తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
12 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :



# జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతం

- ముందస్తు ప్రణాళికతో పటిష్ట భద్రత
- ఎన్నికల నియమావళి ఇంకా అమలులో ఉంది
- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సూర్యాపేట జిల్లా పరిధిలో నిర్వహించిన సూర్యాపేట, కోదాడ, తిరుమలగిరి, హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా జరిగాయని జిల్లా ఎస్పీ నరసింహ బుధవారం తెలిపారు.మున్సిపాలిటీ కేంద్రాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించడంతో పాటు అధికారులకు తగిన సూచనలు సలహాలు అందించారు.ఎన్నికల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ ముందస్తు ప్రణాళికతో భద్రత కల్పించిందని తెలిపారు.జిల్లా పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందన్నారు. ముందస్తు ప్రణాళిక, నిఘా వ్యవస్థ, నిరంతర పర్యవేక్షణ, ఫ్లాగ్ మార్చ్‌లు, సున్నిత ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు వంటి చర్యలతో ఎన్నికలు శాంతియుతంగా సాగాయని పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, మొబైల్ పెట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీమ్‌ల ఏర్పాటు ద్వారా ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగియలేదని, ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఇంకా కొనసాగాల్సి ఉందన్నారు. అందువల్ల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోనే ఉంటుందని తెలిపారు.ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ పోరు

**దేవరకొండ,ఫిబ్రవరి 11 (జనంసాక్షి)** దేవరకొండ పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. వృద్ధులు మహిళలు తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. దేవరకొండ మున్సిపల్ పరిధిలో 20 వార్డులకు గాను 23,830 మంది ఓటర్లు ఉండగా 19,127 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 80.26 శాతం పోలింగ్ నమోదయిందని అధికారులు వెల్లడించారు. 9303 పురుష ఓటర్లు,9823 మహిళా ఓటర్లు, ఇతరులు ఒక ఓటు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ 9 గంటల వరకు 14.21 శాతం నమోదు అయ్యింది. 11 గంటలకు 30.38 శాతం,1 గంటల వరకు 57.61 శాతం, 3 గంటల వరకు 70.13, సాయంత్రం 5 గంటల వరకు 80.26 శాతం నమోదు అయ్యింది.

# ప్రశాంతంగా ముగిసిన మధిర మున్సిపల్ ఎన్నికలు

### కాంగ్రెస్ వైపే ముగ్గు చూపిన మధిర ప్రజలు !




**మధిర, ఫిబ్రవరి 11 (జనంసాక్షి):** మధిర మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.కొన్ని చోట్ల హోరాహోరీగా కొన్నిచోట్ల ప్రశాంతంగా జరిగాయి.22 సీట్ల లక్ష్యంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రణాళికల సిద్ధం చేశారు.ఃతీబ పార్టీ మొదటి నుండి ఇబ్బందులు ఎదుర్కొంటూ చివరికి పోటీ ఇస్తుందా అనే అనుమానాలను పటాపంచలు చేస్తూ హోరా హోరీ గా పోరాడింది.చాలా వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు అన్ని విధాలుగా ముఖ్యంగా ఆర్థికంగా తట్టుకునే విధంగా ఃతీబ అభ్యర్థులు పోరాటం గమనార్హం. 4,6,16 వార్డుల ఇరు పార్టీల అభ్యర్థులకు గతంలో లేని విధంగా ఈ అభ్యర్థులు ఎక్కువ ఖర్చు పెట్టడం గమనార్హం. 16 వ వార్డ్ ఇరువురుకు కోటి రూపాయలకు పైగానే ఖర్చు అయినట్లు మధిర ప్రజానీకం చర్చించుకుంటున్నారు. 1,3,4,5,6,9,10,12,15,17, 18,21, 22 వార్డులు దాదాపుగా కాంగ్రెస్ కైవసం చేసుకోవడం జరుగుతుంది.4,6 వార్డులు పై మధిర ప్రజానీకం బాగా చర్చించుకున్నారు. చివరకు 4 వ వార్డు అవలీలగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుంది. 6 వ వార్డ్ కూడా విజయం సాధించబోతోంది. మిగతా 2లో

# పోలింగ్ సరళి, పోలీస్ బందోబస్త్ పరిశీలించిన పోలీస్ కమిషనర్

**కల్లూరు ఫిబ్రవరి 11(జనంసాక్షి)** జిల్లాలో కొనసాగుతున్న ఐదు మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఎదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఎన్నికల పోలింగ్ నేపద్యంలో కల్లూరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సునీల్ దట్ సందర్శించారు. పోలీస్ బందోబస్త్ ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, రామానుజం, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తో పోలింగ్ పక్రియ, బందోబస్త్ ఏర్పాట్లపై చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకుఅవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.



# నిబద్ధతతో చేసిన పనులే అధికారులకు గుర్తింపునిస్తాయి

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 11 (జనంసాక్షి):** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నీతి నిజాయితి నిబద్ధతతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ క్రమశిక్షణ సమయాభావనకు మారుపేరుగా నిలుస్తూ ప్రజలందరి ఆధారాభిమానులను చూరగొంటున్న కొండమల్లేపల్లి మండల తహసిల్దార్ నరేందర్ జన్మదిన సందర్భంగా వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పూల బొకేను అందించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మండలంలో రైతులకు ఎలాంటి భూ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ మండల ప్రజలకు తమ విలువైన సేవలు అందిస్తున్న తహసిల్దార్ నరేందర్ వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో వారు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థుల ప్రతిభ

**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం స్థానిక శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు ఆసియా ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్-2026 పోటీలలో అండర్-14 కుమిటే బాలుర విభాగంలో ఎస్.కె.అద్నాన్ బంగారు పతకం, కటా విభాగంలో సిల్వర్ పతకాలు సాధించారు. అండర్-12 కుమిటే బాలికల విభాగంలో రెడ్డిబోయిన సోనాక్షి సిల్వర్ పతాకాన్ని , కటా విభాగంలో బాంజ్ పతకం సాధించినారు. ఏ పిల్ 26న దుబాయ్‌లో జరగబోయే ఇంటర్నేషల్ ఛాంపియన్‌షిప్ టోఫీకి అర్హత సాధించినారు. స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శీనగర్ విద్యార్థులు ఆసియా ఇంటర్నేషనల్ స్థాయిలో తమ కరాటే నైపుణ్యాలను పదర్శించి తిరుగులేని శక్తిగా నిలిచి వారి అత్యుత్తమ పదర్శనతో చాంపియన్ షిప్ టోఫీ మరియు అవార్డులు కైవసం చేసుకుని విజయ దుంధుభి మోగించి పముఖుల చేత అభినందనలు పొందడం జరిగింది. స్కూల్‌లో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ కె.శ్రీధర్‌రావు మరియు శ్రీమతి క ష్ణవేణి టోఫీ మరియు పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు, 14, 12 సంవత్సరాల వయస్సులోనే కరాటేలో ఆసియా ఇంటర్నేషనల్ ఛాంపియన్‌షిప్ టోఫీ విజేతలు కావడం గొప్ప విషయం అంటూ తమ పాఠశాలలో ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలను అమలుపరుస్తున్నందున అన్ని రంగాలలో విద్యార్థులు సర్వతోముఖాభివ ద్ధి చెంది అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.వి.ఆర్.మురళీమోహన్, కోచ్ ఎస్.కె.ఖాసీమ్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.




# ప్రశాంతంగా ముగిసిన మధిర మున్సిపల్ ఎన్నికలు

4,6 వార్డుల్లో గెలిచిన అభ్యర్థులు చైర్మన్ రేసులో ఉన్నార.16 వ వార్డు లో టీడీపీ,అభ్యర్థి టీడీపీ రెబల్ అభ్యర్థి కి హోరా హోరి గానడిచింది. 2,8,13,19 వార్డుల్లో ఎతీబ ప్రభావం కనపడింది. 7,11,14,20, వార్డుల్లో కాంగ్రెస్, ఎతీబ అభ్యర్థులుమధ్య పోరు హోరాహోరీ గా నడిచింది. ఈ వార్డుల్లో మూడు వార్డుల్లో స్వల్ప ముగ్గు కాంగ్రెస్ వైపు,ఉండగా ఒక వార్డులో బిఆర్ఎస్ వైపు కనపడింది.మొత్తం మీద మున్సిపల్ రేసులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చైర్మన్ కావడం పక్కాగా కనపడుతుంది. చైర్మన్ రేసులో 6,4 వార్డులో గెలిచిన అభ్యర్థులకు అవకాశం పక్కాగా కనపడుతుంది. డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క నిర్ణయం ఎలా ఉండబోతుందో అందరూ ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

# మహాశివరాత్రి వేడుకల గోడపత్రిక ఆవిష్కరణ



**చంద్రుగొండ,జనవరి 11(జనంసాక్షి):**
మహాశివరాత్రిని పురస్కరించుకొని చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న కనకాద్రి గుట్టలో కొలువైన శ్రీ వీరభద్ర స్వామి ఈనెల 15న జరగనున్న మహాశివరాత్రి వేడుకలకు సంబంధించి గోడపత్రికలను వేద పండితులు పురోహితులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుట్టలపై వేంచేసిన శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని దర్శించుకుని ఆ స్వామి కృపకు పాత్రులు కావాలని వేలాదిమంది హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విప్పర్ల వేణు శర్మ సారేపల్లి శేఖర్ కిరణ్ రెడ్డి హోటల్ నాగ బుంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## నేడు జరిగే కార్మిక చట్టాల పరిరక్షణ

# సమ్మెను జయప్రదం చేయండి

## ఐ ఎఫ్ టి యు పిలుపు

**టేకులపల్లి,ఫిబ్రవరి 11(జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని నూతన వ్యవసాయ చట్టాలను నూతన విద్యుత్ బిల్లును ఉపసాగించుకోవాలని తదితర డిమాండ్లతో నేడు జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం టేకులపల్లి లో జరిగిన సమ్మె విజయవంతం కోరుతూ జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాల పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం బాధ్యతగా విధిగా స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొని నిరసనను పాలకులకు తెలియజేయాలని ఆయన అన్నారు.కార్మికులు తమ యొక్క విధులను బహిష్కరించి ఈ సమ్మెలో పాల్గొనాలని, సమ్మెలో బ్యాంకు, సింగరేణి, గ్రామపంచాయతీ, భవన నిర్మాణ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశ, అంగన్వాడి, మిషన్ భగీరథ తదితర అత్యవసర విభాగాల కార్మికులు కూడా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో ఏళ్లగా కార్మికులు కొట్లాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలను మార్చి కార్మిక వర్గం యొక్క చెమటను పీల్చే విధంగా సవరణలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మూడు బిచ్చు, ఈసం మహేష్, బోడ మంచా, కానుగుల వెంకన్న, మేకల వినోదు, గుగులోతు రామారావు, కత్తుల ఎర్రయ్య, క్రాంతి కుమార్, జక్కుల వెంకన్న, జంపన్న,తార్య, వెంకటేశ్వర్లు, భాస్కర్, అన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ కూలీలకు పనిముట్లు పంపిణీ

**టేకులపల్లి, ఫిబ్రవరి 11(జనంసాక్షి):**
టేకులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద పనిచేస్తున్న కార్మికులకు 30 గ్రూపులకు గాను 30 గడ్డపారలు,60 పారలు,90 బొచ్చెలు తదితర పనిముట్లను టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్ చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దీప్తి, ఉప సర్పంచ్ వసంత,వార్డు సభ్యులు జీజ, సుజాత, రామకృష్ణ, కిరణ్, గణేష్, ఉషా, కోక,కోటేశ్వరరావు,బాబురావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## తెలంగాణ ప్రాంతీయ స్థాయికి

# ఎంపికైన "త్రివేణి" ప్రాజెక్టు

**ఖమ్మం, (జనంసాక్షి):**
పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికై విద్యార్థులు అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన విప్రో ఎర్థియన్ 2025-26 ప్రాంతీయ స్థాయి గుర్తింపు కార్యక్రమం , నాంపల్లిలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ లో అత్యంత ఉత్సాహంగా జరిగింది సిపిఆర్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ సెంటర్ విప్రో ఫౌండేషన్, తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల, ఖమ్మం విద్యార్థులు "బయోడైవర్సిటీ" అనే అంశం మీద చేసిన అద్భుతమైన కృషికి ఈ విజయం దక్కింది. వీరి యొక్క ప్రాజెక్టు ప్రాంతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం చాలా గర్వకారణం. ఈ విజయానికి సంబంధించి డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ప్రాంతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం చాలా ఆనందంగా ఉందని , వీరు భవిష్యత్తులో ఎన్నో శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఖ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి పిల్లలు ఇట్లాంటి కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుంటారని, ఈ ప్రాజెక్టు సంబంధించి గైడ్ టీచర్ దార్ల ప్రియాంక, మరియు విద్యార్థిని విద్యార్థులు ం.వనిషారెడ్డి, ఖ షణ్ముఖ లక్ష్మి , ఉ.ఆరాధ్య, ఖ,సుస్మిత ం కార్తీక లను అభినందించారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు మెమొంటోలు మెరిట్ సర్టిఫికెట్లను ప్రధాన అతిధులు అయినటువంటి హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రోహిణి, ూఖఅః నుండి డాక్టర్ డబ్ల్యూ జి ప్రసన్నకుమార్, ూఅఇఖీ నుండి శ్రీ మధుసూదన్ రెడ్డి మరియు అఖఖీఇఇఅ ప్రతినిధి కే వెంకటరత్నం తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు..

## పశు వైద్య శిబిరం ఏర్పాటు

**వలిగొండ మండలం ఫిబ్రవరి 11 (జనంసాక్షి)**
వలిగొండ మండలంలోని నా తల్లగూడెం గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ మోటి జంగమ్మ లింగస్వామి. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి రామ్మోహన్ రెడ్డి , విజయ డైరీ చైర్మన్ ఉలిపే పాండు, మోటి బుచ్చయ్య , డాక్టర్ మల్లేశం , స్వామి, రైతులు మోటినరసింహ, స్వామి , దానయ్య వీరస్వామి బుచ్చయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## అనాధ మృతదేహానికి

# అంత్యక్రియలు

**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం రూరల్ పోలీస్ పరిధిలోని ముత్తగూడెం గ్రామ డబల్ బెడ్ రూమ్ దగ్గర సాగర్ కాలంలో ఈ నెల 7వ తారీకు రోజున గుర్తుతెలియని వృద్ధ మహిళ శవం సాగర్ కాలవలో లభ్యం కాగా ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురి. లో భద్రపరిచిన పోలీసులు ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాధ శవంగా భావించిన ఖమ్మం రూరల్ పోలీస్ వారు మృతదేహాన్ని పోస్టుమార్టం చేయించిన పోలీసు వారు మృతదేహాన్ని అంత్యక్రియలు చేయూట కొరకు ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి లిఖిత పూర్వకంగా అనుమతించగా పోలీసులు, వైద్య సిబ్బంది సమక్షంలో అన్నం ఫౌండేషన్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గౌరవప్రదంగా మృతదేహాన్ని తెల్ల వస్త్రంలో చుట్టి పూలు పూలదండలు గౌరవించి నగరంలోని బల్లేపల్లి వైకుంఠ ధామానికి మృతదేహాన్ని తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# కామ్రేడ్ ధనియాకుల గురవయ్య స్ఫూర్తితో సిపిఎం పార్టీని బలోపేతం చేయాలి



**పెన్ పహాడ్, ఫిబ్రవరి 11 (జనంసాక్షి) :** కామ్రేడ్ ధనియాకుల గురవయ్య స్ఫూర్తితో సిపిఎం పార్టీని బలోపేతం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, సీ ఐ టి యు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ అన్నారు. బుధ వారం నాగులపాటి అన్నారం గ్రామంలో కామ్రేడ్ ధనియాకుల గురువయ్య 27వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లా డారు. 1999 సంవత్సరం కంటే ముందు సూర్యాపేట, తుంగతుర్తి ఉమ్మడి డివిజన్ ల సీ పీ యం పార్టీ కార్యదర్శి గా ప్రజా నాయకుడుగా కామ్రేడ్ ధనియాకుల గురవయ్య పని చేస్తూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారని, తెలిపారు. తన జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసి పేద ప్రజలకు ఇళ్ళు, ఇండ్ల స్థలాలు అందించిన మహా యోధుడు గురువయ్య అని అన్నారు. దొరల భూస్వాములకు వ్యతిరేకంగా నిలిచి కుల వివక్షతను వ్యతిరేకిస్తూ సమ సమాజ స్థాపన కోసం కృషి చేశారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో సిపిఎం పార్టీని బలోపేతం చేస్తున్న కామ్రేడ్ గురవయ్యను హత్య చేస్తేనే సిపిఎం పార్టీ బలహీనత పడతది, ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేని నరహంతక ముఠా దారి కాచి 1999 ఫిబ్రవరి 11న అత్యంత కిరాతకంగా సూర్యాపేట పట్టణంలో హతమార్చారన్నారు. ఆయన మరణించినాగాని ఇంకా ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచాడని తెలిపారు. అనంతరం కామ్రేడ్ గురవయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి అయితబోయిన సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ ధనియాకుల వెంకటేశ్వర్లు, జిపి వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మీసాల లచ్చయ్య, ముదిగొండ వీరస్వామి జిపి వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షుడు నకిరేకంటి నరసయ్య, వార్డు సభ్యులు మేడం రమణయ్య, నకిరేకంటి భవాని రాంబాబు, సిపిఎం నాయకులు శౌర్యాల జానయ్య చారి, నకిరేకంటి రమేష్, ధనియాకుల ఉజేష్ వర్మ, మేకల నాగయ్య, అంతయ్య, చిట్యాల కార్తీక్, దొంతగాని వీరస్వామి, నకిరేకంటి సత్యం, గర్నె నాగరాజు, చిట్యాల అంజయ్య, వేముల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు..

# దోటీ పాండురయ్యకు అంతిమ వీడుకోలు



**కనగల్లు, ఫిబ్రవరి 11 (జనం సాక్షి)** సిపిఐ సీనియర్ నాయకులు దోటీ పాండురయ్య అకాల మరణం చెందడంతో పార్టీ నాయకులు ఆయన స్వగ్రామం కురం పెల్లిలో మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లెపల్లి ఆదిరెడ్డి లు అంతిమయాత్రలో పాల్గొని పాండురయ్య పాడే మోశారు. జననాట్యమండలి కళాకారుల డప్పు, పాటలతో ఆయనని స్మరించుకుంటూ శవయాత్ర కొనసాగించి ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గురిజా రామచంద్రం, జలసాధన సమితి కన్వీనర్ దూసర్ల సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ ఓర్సు పెంటయ్య, సిపిఐ నాయకులు గుర్రం వెంకటరెడ్డి, కావలి యాదయ్య, బోగారి రామకోటి గంట సత్యనారాయణ, జోగు సురేందర్, ఈశ్వరయ్య, కృష్ణయ్య,నరసింహ, గంట రమేష్, సత్యం, సిపిఐ శ్రేణులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి తహసిల్దార్ నరేందర్ జన్మదిన సందర్భంగా బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. అధికారులు, కార్యాలయ సిబ్బంది సమక్షంలో తహసిల్దార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ నిర్వహించి పుష్పగుచ్ఛాలు బహూకరించి శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన వేడుకలు జరుపుకున్న తహసిల్దార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో వారు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

జనంసాక్షి, కొండమల్లేపల్లి.

# పోషక విలువలతో కూడిన ఆహారంతోనే ఆరోగ్యం

## శ్రీమంతాల కార్యక్రమంలో సర్పంచ్ మంద నాగరాజు



**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 11 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ పరిధిలోని గౌతాపురం అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్, ఐటీసీ అనుబంధ సంస్థ నేతృత్వంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పోషక విలువలతో కూడిన ఆహారంతోనే ఆరోగ్యమని స్థానిక సర్పంచ్ మందా నాగరాజు అన్నారు. ఐసిడిఎస్, ఐటీసీ అనుబంధ సంస్థ నేతృత్వంలో సంబంధిత అధికారులు, ఆయా సంస్థ ప్రతినిధుల సమన్వయంతో స్థానిక గర్భిణీ మహిళకు సామూహిక శ్రీమంత కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంద నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ముందుగా గర్భిణీ స్త్రీలకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలుపుతూ, గర్భిణీగా ఉన్న సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషణలతో కూడిన ఆహారపు అలవాట్లు, తదితర సంరక్షణ విషయాలను అంగన్వాడి సిబ్బంది ద్వారా తెలుసుకొని తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, బాలింతలు, గర్భిణులు, చిన్నారులతో బుధవారం సామూహిక శ్రీమంతాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు ఆయా ప్రతినిధులు, అంగన్వాడి సిబ్బంది సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం, తీసుకోవాల్సిన ఆహారపదార్థాలు, చిరుధాన్యాలపై సూపర్వైజర్ సక్కుబాయి అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ క్రమం తప్పకుండా అంగన్వాడీ సెంటర్లలో పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూపర్వైజర్ సూచించారు. అనంతరం ఐటీసీ మిషన్ సునేత్రా కల్, ఐజిడి సంస్థ నుండి స్వాతి మాట్లాడుతూ ముందుగా విచ్చేసిన అందరికి నమస్కారం చెబుతు, గర్భిణీ స్త్రీ లకు శ్రీమంతం అనేది చాలా సంతోషకరమైన వేడుక అని, అదేవిధంగా గర్భిణీగా ఉన్నప్పుడు చాలా జాగ్రత వహించాలి, ప్రధానంగా రక్త హీనత (అనీమియా) గురించి ప్రస్తావించారు, అనీమియా బారిన పడకుండా మంచి పోషణ తో కూడిన ఆహారం తీసుకోవటంతో పాటు తప్పనిసరిగా రెగ్యులర్ చెకప్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ మండల సంబంధిత అధికార బృందం, ఐటీసీ అనుబంధ సంస్థ అయిన సునెత్రా కాల్ ప్రతినిధులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్స్ జీవి రమణ, లలిత -ఐజీడీ సంస్థ నుండి ఫీల్డ్ కోడినేటర్స్ స్వాతి, ప్రశాంతి అభిషేక్ స్థానిక అంగన్వాడీ సిబ్బంది, గర్భిణీ మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# తేరట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

## ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్



చౌటుప్పల్ ఫిబ్రవరి 11(జనం సాక్షి) గట్టుప్పల్ మండలం తేరట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు. బుధవారం ఆయన తన స్వగ్రామమైన తేరట్‌పల్లిలోని పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు,ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేను పుట్టి పెరిగిన ఈ ఊరి పాఠశాల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం నా బాధ్యత అని తెలిపారు. తేరట్‌పల్లి ప్రభుత్వ పాఠశాలను ఒక ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్ది, కార్పొరేట్ స్థాయి వసతులను ఇక్కడ కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం పాఠశాలను అన్ని హంగులతో తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. విద్యార్థుల కోసం స్టేజ్ నిర్మాణం, క్రికెట్, కోకో క్రీడా సామగ్రి, స్పోర్ట్స్ కిట్లు, డ్రెస్సులు, షూస్ పంపిణీ చేస్తామన్నారు. తాగునీటి కోసం వాటర్ ఫిల్టర్ ఏర్పాటు, విద్యార్థుల కోసం ఆధునిక టాయిలెట్స్ నిర్మాణం చేస్తామని పేర్కొన్నారు పాఠశాల ఆవరణలో అందమైన గార్డెన్ ఏర్పాటుతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి ఆదర్శ పాఠశాలగా మార్చడమే లక్ష్యమన్నారు.

## పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో

# కెరియర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్

## పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున రావు

**నాంపల్లి, ఫిబ్రవరి 11(జనం సాక్షి)** నాంపల్లి మండలంలోని పెద్దాపురం ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్ మొదటి,రెండవ సంవత్సరం విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కెరియర్ గైడెన్స్ అండ్ కౌన్సిలర్ బూరుగు రమేష్ విద్యార్థులకు పదవ తరగతి,ఇంటర్మీడియట్ తరవాత పై చదువులు ఎంచుకోవలసిన కోర్సుల ప్రాముఖ్యతను ఐ ఐ ఐ టీ గురించి , ఇంజనీరింగ్, నర్సింగ్ , మెడికల్ ఎడ్యుకేషన్ ఆయా కోర్సుల ప్రాధాన్యతను గురించి విద్యార్థులకు వివరంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ భవిష్యత్ ఉన్నతంగా ఉండాలి అంటే కష్టంతో కాకుండా ప్రతి ఒక్క విద్యార్థి ఏ సబ్జెక్టు అయినా ఇష్టంతో చదవి ఉన్నత విద్యను అభ్యసించాలని తెలిపారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించి మీ తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి,ఇంటర్ తరువాత విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట జిల్లాలో 79.90 శాతం పోలింగ్ నమోదు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో మున్సిపల్ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో జరిగిన ఎన్నికల్లో 79.90 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 9 గంటల వరకు 9.58 శాతం, 11 గంటల వరకు 28.38 శాతం, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 50.68 శాతం, 3 గంటల వరకు 67.37శాతం, సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి 79.90 పోలింగ్ నమోదు అయింది. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించారు. 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వారికి ఓటు హక్కును వినియోగించుకునే సదుపాయం కల్పించారు. ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటింగ్ లో పాల్గొన్నారు. జిల్లాలో మొత్తంగా 79.90 శాతం పోలింగ్ నమోదు అయింది. హుజూర్ నగర్ మున్సిపాలిటీలో 82.88 శాతం, కోదాడ మున్సిపాలిటీలో 77.05 శాతం, నేరేడుచర్ల మున్సిపాలిటీలో 79.24 శాతం,సూర్యాపేట మున్సిపాలిటీలో 79.38శాతం, తిరుమలగిరి మున్సిపాలిటీలో 88.36 శాతం పోలింగ్ నమోదైంది. ఐదు మున్సిపాలిటీలలోని మొత్తం 219972 మంది ఓటర్లలో 175759 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో పురుషులు 85694, మహిళలు 90039, ఇతరులు 26 మంది ఉన్నారు.పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఈ నెల 13న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె.నరసింహ ఎన్నికల ప్రక్రియను పరిశీలించేందుకు వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.








# ముగిసిన పుర పోరు పోలింగ్ పర్వం..

## పోటెత్తిన ఓటర్లు.. రికార్డు స్థాయిలో 91.52 శాతం పోలింగ్

**చండూరు, ఫిబ్రవరి 11 (జనంసాక్షి)**
మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ బుధవారం అత్యంత ఉత్సాహంగా, ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7.00 గంటల నుండి ఓటర్లు భారీ సంఖ్యలో తరలిరావడంతో పోలింగ్ కేంద్రాలు సందడిగా కనిపించాయి. సాయంత్రం 5.00 గంటల సమయానికి మున్సిపాలిటీలో రికార్డు స్థాయిలో 91.52 శాతం ఓటింగ్ నమోదైనట్లు రిటర్నింగ్ అధికారి (ఆర్ వో) కోటేశ్వర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. చండూరు మున్సిపాలిటీలో మొత్తం 11,370 మంది ఓటర్లు ఉండగా, సాయంత్రం లోపు 10406 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని మొత్తం 10 వార్డుల్లోనూ ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా సాగిందని ఎన్నికల అధికారులు తెలిపారు. పోలింగ్ శాతం గణనీయంగా పెరగడంపై అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం 5.00 గంటల సమయానికి 91.52 శాతం (10406 ఓట్లు) పోలింగ్ నమోదైంది. ఇందులో పురుషులు 5,151 మంది, మహిళలు 5,254 మంది ఓటు వేశారు. అయితే, 'ఇతరుల' నుండి 1 ఓటు నమోదయిందని సహాయ జిల్లా ఎన్నికల అధికారి ఎల్. మల్లేశం వివరించారు.



**స్ఫూర్తిదాయక ఘటన**
శారీరక వైకల్యం అడ్డువచ్చినా, ఒక దివ్యాంగ ఓటరు తన ప్రజాస్వామ్య బాధ్యతను మరువలేదు. చండూరు హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ఒక వృద్ధ దివ్యాంగురాలు తన కుటుంబ సభ్యుల సాయంతో వచ్చి ఓటు వేశారు. అధికారుల సహకారంతో తన ఓటు హక్కును వినియోగించుకోవడం అందరినీ ఆకట్టుకుంది. చండూరు మున్సిపాలిటీలో అత్యధికంగా 91.52 శాతం పోలింగ్ నమోదైంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన 2026 సంవత్సరం మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక ఓటింగ్ నమోదైన రెండో మున్సిపాలిటీగా చండూరు నిలిచింది

**కౌంటింగ్... చైర్మన్ ఎన్నిక కోసం ఎదురు చూపు...**
మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, పోలైన ఓట్ల లెక్కింపు ఈ నెల 13వ తేదీన (శుక్రవారం) జరగనుంది. అదే రోజు సాయంత్రానికి ఫలితాలు వెల్లడవుతాయి.ప్రమాణ స్వీకారం: ఎన్నికైన వార్డు సభ్యులు ఫిబ్రవరి 16వ తేదీ ఉదయం 11:00 గంటలకు ప్రమాణ స్వీకారం చేస్తారు. అదే రోజు మధ్యాహ్నం 12:30 గంటలకు మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికకు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు.



## డే బై ఏళ్ల సమస్యకు పరిష్కారం

**కనగల్లు, ఫిబ్రవరి 11 (జనంసాక్షి)**
మండలంలోని జి ఎడవెల్లి గ్రామంలో వెలసిన శ్రీ సదా సాంబశివపురాతన శివాలయం కు సరైన దారి లేకపోవడంతో భక్తుల ఆరాధనకు నోచుకోక శిథిలావస్థకు చేరుకుంది. ఆ శివాలయం వద్దకు పూజలకు వెళ్లే భక్తులు సరైన దారి లేకపోవడంతో నరకయాతన పడాల్సిన పరిస్థితి దాపురించింది. ఈ పరిస్థితిని అధిగమించడానికి గ్రామవాసి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గడ్డం అను పు రెడ్డి చొరవ తీసుకొని శివాలయం వద్దకు వెళ్లే దారికి ఇరువైపులా ఉన్న రైతులను సమీకరించి వారితో చర్చించి రైతుల సమన్వయంతో శివాలయం వెళ్లే బాటకు మార్గం సులభం చేసి జెసిబి సహాయంతో బాట పై ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి దారివేశారు. సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు, శివ భక్తులు హర్షం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరసనబోయిన వెంకటేశం, గ్రామ యువకులు గౌని నరేష్, చొప్పరి సైదులు, పోలే ఉమాపతి, పోలే నారాయణ, సోముబాబు, రాంబాబు, రాదు, పూజారులు మహంకాళి రమేష్ కుమార్ శర్మ, కాటేపల్లి లక్ష్మి నరసయ్య శర్మ, పవన్ శర్మ, నర సింహాచారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి




సూర్యాపేట (జనంసాక్షి):
పీఎం మోదీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను హరించి వేయడాన్ని, విత్తన చట్టం, విద్యుత్ సవరణ చట్టంను రద్దు చేయాలని, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, కార్మికుల కనీస వేతనాలను 26 వేల రూపాయలకు పెంచాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, అమ్మకాన్ని నిలిపివేయాలని కోరుతూ నేడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు వెంపటి గురుజీ, ఐఎఫ్టియు జిల్లా నాయకులు సామ నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ నుండి ఉదయం 10.30కు ప్రారంభమయ్యే ర్యాలీలో కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## నేడు మహాత్మా గాంధి జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక : ఎం పి డి వో. అర్ కె శర్మ

**నాంపల్లి, ఫిబ్రవరి 11 (జనంసాక్షి)**



నాంపల్లి మండలంలో మహాత్మా గాంధి జాతీయ ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను నేడు నాంపల్లి మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో ఎంపిడివో అర్ కె శర్మ తెలిపారు. ఈ సమావేశంలో నాంపల్లి మండలంలోని అన్ని గ్రామపంచాయతీ పరిధిలో తేదీ 01-04-2024 నుండి తేదీ 31-03-2025 వరకు చేపట్టిన పనులకు తేదీ 02-02-2026 నుండి తేదీ 11-02-2026 వరకు మండలంలోని 32 గ్రామపంచాయితీ లో సామాజిక తనిఖీలు నిర్వహించిన బృందాలు తనిఖీ చేసిన అంశాలపై సమావేశం నిర్వహిస్తారు.

## చండూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం



**చండూరు ఫిబ్రవరి 11 (జనంసాక్షి)**
చండూరు మున్సిపాలిటి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న సీపీఐ పార్టీ బలపరచిన కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు కౌన్సిలర్,ఛైర్మెన్ అభ్యర్థి డాక్టర్ కోడి శ్రీనివాసులు అరుణ దంపతులు కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలలో కౌన్సిలర్ పదికి పది వార్డులలో గెలిచి కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మర్రిగూడ గ్రామపంచాయతీలో
# 58 వీధి లైట్ల ఏర్పాటు

భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మర్రిగూడ సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్

**మర్రిగూడ,ఫిబ్రవరి11 (జనంసాక్షి):**
మర్రిగూడ గ్రామపంచాయతీ లో ఫిబ్రవరి14 నుండి మొదలుకానున్న శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజురైనా 58 వీధి లైట్లను బుధవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మర్రిగూడ గ్రామపంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ వీది లైట్లు మర్రిగూడలోని ప్రధాన రహదారి వీధుల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాత్రి సమయంలో ప్రజలకు మెరుగైన వెలుగు సౌకర్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, ఎం సతీష్,పోనుగోటి శేఖర్,మహమ్మద్ జమీర్, జర్పుల హనుమంతు, సిలివేరు కల్పన, రవి, తిరుమని అంజమ్మ, శ్రీను నాయక్, అమంచ రమేష్ ఉన్నారు.







## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

**హాలియాలో 85.78,మొత్తం ఓట్లు 11696,పోలైనవి 10033 ఓట్లు**

**హాలియా జనం సాక్షి ఫిబ్రవరి 11**
హాలియాలో మున్సిపల్ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. హాలియా మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు గాను ఇప్పటికే 10వ వార్డు ఏకగ్రీవం కాగా 11 వార్డులకు ఎన్నికలు జరిగాయి. హాలియా మున్సిపాలిటీలో 11 వార్డులకు గాను 111696 ఓటర్లు ఉండగా 10033 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఒకటవ వార్డు మొత్తం ఓట్లు 990 ఓట్ల గాను 874 ఓట్లు పాలయ్యాయి. (88.28 శాతం) రెండో వార్డు 1110 ఓట్లకు గాను 951 (85.67),మూడో వార్డు 1052 ఓట్లకు గాను 847 ఓట్లు(80.51), నాలుగో వార్డు 1041 ఓట్లకు గాను 902(86.64), ఐదవ వార్డు 1014 ఓట్లకు గాను 853 ఓట్లు (84.12), ఆరవవాడు 1078 ఓట్లకు గాను 916( 84.97), ఏడవ వార్డు 1089 ఓట్లకు గాను 930 ఓట్లు(85.39) ఎనిమిదవ వార్డు 1003ఓట్లకు గాను 810 ఓట్లు(80.75) 9వ వార్డు 1100 ఓట్లకు గాను 963 ఓట్లు(87.54) 11వ వార్డు 1077 ఓట్లకు గాను 982 ఓట్లు (91.17)ఓట్లు, 12వ వార్డు 1142 ఓట్లకు గాను 1005 ఓట్లు (88.00) శాతం పోలైనట్లు తెలిపారు. నాగార్జునసాగర్ లో మాజీ సి ఎల్ పి కొందూరు జానారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. హాలియా మున్సిపాలిటీలో నోముల భగత్ కుటుంభ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.



# హాలియాలో దొంగ ఓట్లు వేసిన కాంగ్రెస్ నేతలు

- ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా కాంగ్రెస్ అరాచకాలు. .
- కాంగ్రెస్ నాయకులపై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ విమర్శలు..




**హాలియా, ఫిబ్రవరి 11 జనంసాక్షి:**
హాలియా మున్సిపాలిటీలో ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆరోపించారు. హాలియాలో బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన, అమెరికాలో నివసిస్తున్న వారి పేర్లతో ఇతరులను తీసుకొచ్చి దొంగ ఓట్లు వేయిస్తున్నారని అన్నారు. మున్సి పాలిటీ పరిధిలోని ఏడో వార్డు, 13వ పోలింగ్ కేంద్రంలో వీరమల్ల నిఖిల్, వెంకటేశ్వర్లు, జ్యోతి ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నారని తెలిపారు. వారు ఈ ఎన్నికల్లో పాల్గొనలేదని, అయినప్పటికీ వారి పేర్లతో ఇతరులు ఓట్లు వేసినట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఇది అన్యాయం మాత్రమే కాక ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.ఓటమి భయంతో కాంగ్రెస్ నాయకులు గత రాత్రి నుంచి బిఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అయినప్పటికీ తమ పార్టీ కార్యకర్తలు ధైర్యంగా ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్య వ్యవస్థకే సిగ్గుచేటుగా ఉందన్నారు. ప్రశాంత వాతావరణంలో జరుగుతున్న ఎన్నికలను భంగం చేయడానికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గెలుపోటములను ప్రజాక్షేత్రంలో నిజాయితీగా స్వీకరించాలని, బెదిరింపులు, దొంగ ఓట్లు వంటి చర్యలు తగవని హితవు పలికారు. దొంగ ఓట్ల అంశంపై ఎన్నికల నిర్వహణాధికారికి ఫిర్యాదు చేసినట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. కేంద్రంలోని దృశ్యాల ఆధారంగా దొంగ ఓట్లు వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎన్నికల నిర్వహణాధికారి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి, కర్ణ నర్సిరెడ్డి, సాదం సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సజావుగా సాగిన పురపోరు ఎన్నికలు

### పోలింగ్ సరల్ని పరిశీలించిన కలెక్టర్ చంద్రశేఖర్



**కనగల్లు, ఫిబ్రవరి 11 (జనంసాక్షి)**
నల్లగొండ కార్పొరేషన్ తోపాటు, మిర్యాలగూడ, దేవరకొండ, హాలియా, నందికొండ, చిట్యాల, చండూర్, మునిసిపల్ ఎన్నికలు సజావుగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ తెలిపారు. ఎన్నికలు ఉదయం 7 గంటలకే ప్రారంభమై ఐదు గంటలకు ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా ప్రశాంతంగా పోలింగ్ సరలి కొనసాగిందని పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలోని ఎస్సార్ గార్డెన్ వద్ద ఉర్దూ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అక్కడ ఓటర్లకు కల్పించిన సౌకర్యాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగుల కోసం వీల్ చైర్ ఏర్పాటు చేసి వాళ్లకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా చూడాలని అధికారులకు సూచించారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ఓటర్లకు అవగాహన కల్పించినట్టు తెలియజేశారు. బోయవాడ ప్రాంతంలోని మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఓటర్లు తమ వద్ద ఉన్న 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదేని కార్డును వెంట తెచ్చుకొని ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా పోలింగ్ బూత్ లో సెల్ ఫోన్ తీసుకు వెళ్లకుండా గేటువే దగ్గర పోలీసులు తనిఖీ చెయ్యాలన్నా రు. మున్సిపల్ సాధారణ ఎన్నికల పరిశీలకు జీ రమేష్, జాయింట్ కలెక్టర్, జై శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర, తాసిల్దార్ పరుశరాం, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.